TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

ఆదిత్య తెలంగాణ

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 170 | బుధవారం 04 నవంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



ఢిల్లీ వ్యాపార సంఘాల

పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

నిరసనకారుల ఆందోళనల వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఢిల్లీలోని వ్యాపార సంఘాల వారు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నిరసన తెలిపే హక్కు అందరికీ ఉంటుందని.. ఆందోళనలను నిర్వహించేవారిని ప్రతివాదులుగా పిటిషన్‌లో పేర్కోవాలని ఆదేశించింది. ఈ మేరకు ఢిల్లీలో సుదీర్ఘ నిరసనలపై కేంద్ర ప్రభుత్వానికి, ఇతరులకు నోటీసులు జారీ చేసింది.నిరసనల వల్ల వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని.. పండుగల సీజన్‌లో ఆందోళనల వల్ల కన్నాట్ ప్లేస్ (జూ) వ్యాపారాలు దెబ్బతిన్నాయని.. 50 లక్షల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. వ్యాపారాల సంఘాలు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లాయి.

2



రాహుల్ జుగుప్సాకరమైన వ్యక్తి..

విదేశీ సాయం వ్యాఖ్యలపై బీజేపీ మండిపాటు

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. విదేశీ సాయంతోనే ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలో కొనసాగుతున్నారని రాహుల్ ఎక్స్‌లో ఆరోపించిన విషయం తెలిసిందే. బీజేపీ ఆర్థిక వ్యవస్థను విదేశీయులే నియంత్రిస్తున్నారని ఆయన ట్వీట్ చేశారు. దీంతో ఆయన వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ ప్రతినిధి సీఆర్ కేశవన్ తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. రాహుల్ గాంధీ ఒక అసహ్యకరమైన, జుగుప్సాకరమైన వ్యక్తి అని ఆయన విమర్శించారు. రాహుల్ నిరాధార, పేలవ ఆరోపణలు చేసి చివరకు నవ్వులపాలవుతారని, అది ఆయనకు అలవాటేనని కేశవన్ ట్వీట్ చేశారు.

2



మహారాష్ట్రలో ఆహార కల్తీపై

ఎఫ్‌డీఏ కొరడా.. 9 కోట్ల విలువైన సరుకు సీజ్

మహారాష్ట్రలో ఆహార కల్తీపై ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) కొరడా ఝుళిపించింది. కల్తీకి పాల్పడుతున్న 19 వ్యాపార సంస్థల లైసెన్సులను ఎఫ్‌డీఏ సస్పెండ్ చేసింది. లైసెన్సులు రద్దయిన వ్యాపార సంస్థల్లో పతంజలి ఆయుర్వేద్ కూడా ఉంది. అంతేకాకుండా రూ.9 కోట్ల విలువైన సరుకును కూడా సీజ్ చేసింది.



రూ.21,800 కోట్ల మెట్రో పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన, ప్రారంభోత్సవం



మహారాష్ట్రలోని పుణె మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన రూ.21,800 కోట్ల విలువైన పనులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. పుణె మెట్రో మూడో లైన్ (పింక్ లైన్)ను మోదీ ఇవాళ (మంగళవారం) వర్చువల్‌గా ప్రారంభించారు. దాదాపు 23 కిలోమీటర్ల పొడవైన ఈ మెట్రో మార్గం ద్వారా నగరంలోని ప్రముఖ ఐటీ హబ్ హింజేవాడి నుంచి శివాజీనగర్ వరకు మెట్రో కనెక్టివిటీ అందుబాటులోకి రానుంది. రూ.8,300 కోట్లకు పైగా వ్యయంతో దీనిని నిర్మించారు. కాగా, మాన్ నుంచి షిండ్‌వానే వరకు ఉన్న మరో మార్గాన్ని 2027 మార్చి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మార్గం పూర్తయితే.. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యాన్ని తగ్గించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ మెట్రో లైన్‌లో మరో ప్రత్యేకత కూడా ఉంది. రైళ్లను పూర్తిగా మహిళా రైలు ఆపరేటర్లే నిర్వహించనున్నారు.

డిస్ట్రిక్ట్ కోర్టు మెట్రో స్టేషన్ వరకు ఈ కారిడార్ విస్తరించి ఉంది. ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు, నిత్యం కార్యాలయాలకు వెళ్లే ప్రయాణికులకు ఉపయోగపడనుంది.అలాగే, రోడ్డు మార్గంలో ప్రయాణించే వారిపై ఒత్తిడి తగ్గించడంతో పాటు ట్రాఫిక్



కేసీఆర్ హయాంలో తెలంగాణ

సొత్తును కొల్లగొట్టారు.. మంత్రి పొంగులేటి ధ్వజం



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తొమ్మిదిన్నరేళ్లు తెలంగాణను ఏలి పేదోళ్ల కష్టాలను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. వారి స్వార్థానికి, స్వలాభానికి రాష్ట్ర సొత్తును ఆ దొరలు కొల్లగొట్టి, ప్రజలను పేదవాళ్లుగా చేశారని ఆగ్రహించారు. ఈరోజు (మంగళవారం) ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ తెల్దారుపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.

2



త్రిపురలో బీఎస్ఎఫ్ జవాన్లపై దాడి.. సీఎం మాణిక్ సాహా ఆగ్రహం

తెలంగాణను కరువు రాష్ట్రంగా

ప్రకటించాలి: ఎమ్మెల్యే కూనంనేని



జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోయి బీడు భూములుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణను కరువు రాష్ట్రంగా ప్రకటించాలని.. కరువు ప్రభావిత ప్రాంతాలకు వెంటనే ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

అర్హుల ఓట్లు తొలగిస్తే సహించం..

ప్రతి ఓటుకూ లెక్క చెప్పాల్సిందే: మంత్రి ఉత్తమ్ కుమార్



మహా పాదయాత్ర సక్సెస్.. టీ బీజేపీ చీఫ్‌ను అభినందించిన అమిత్ షా



ఢిల్లీ వ్యాపార సంఘాల పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఇంటర్నెట్ డెస్క్:

నిరసనకారుల ఆందోళనల వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఢిల్లీలోని వ్యాపార సంఘాల వారు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నిరసన తెలిపే హక్కు అందరికీ ఉంటుందని.. ఆందోళనలను నిర్వహించేవారిని ప్రతివాదులుగా పిటిషన్‌లో పేర్కోవాలని ఆదేశించింది. ఈ మేరకు ఢిల్లీలో సుదీర్ఘ నిరసనలపై కేంద్ర ప్రభుత్వానికి, ఇతరులకు నోటీసులు జారీ చేసింది.నిరసనల వల్ల వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని.. పండుగల సీజన్‌లో ఆందోళనల వల్ల కన్నాట్ ప్లేస్ (ఖూ) వ్యాపారాలు దెబ్బతిన్నాయని.. 50 లక్షల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. వ్యాపారాల సంఘాలు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లాయి. తమకు న్యాయం చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశాయి. కాగా.. పిటిషన్‌పై విచారణ చేసిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నిరసనకారులను, ఆందోళన నిర్వహించే వారిని పిటిషన్‌లో ప్రతివాదులుగా చేర్చకపోతే ఎటువంటి నిర్ణయం తీసుకోలేమని.. వారి పేర్లను కూడా పిటిషన్‌లో చేర్చాలని సూచించింది.ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 'ప్రాథమిక హక్కుల పేరుతో నిరసన ప్రాంతాలను.. నిరవధికంగా ఒక్కరే ఆక్రమించలేరు. ఇతరుల ఆవేదననూ గుర్తించాలి. సమాజంలో ఇతరులకు కూడా.. తమ సమస్యలపై గళమెత్తే హక్కు ఉంటుందని గుర్తించాలి' అని వ్యాఖ్యానించింది. కాగా.. మాస్ డిటెన్షన్లు, పోలీసు బలప్రయోగాలు, మెట్రో స్టేషన్లు, ఇంటర్నెట్ సేవల నిలిపివేతపై దాఖలైన పిటిషన్లను కూడా సుప్రీంకోర్టు విచారణ చేసింది.

రాహుల్ జుగుప్సాకరమైన వ్యక్తి.. విదేశీ సాయం వ్యాఖ్యలపై బీజేపీ మండిపాటు

ఇంటర్నెట్ డెస్క్:

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. విదేశీ సాయంతోనే ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలో కొనసాగుతున్నారని రాహుల్ ఎక్స్‌లో ఆరోపించిన విషయం తెలిసిందే. బీజేపీ ఆర్థిక వ్యవస్థను విదేశీయులే నియంత్రిస్తున్నారని ఆయన ట్వీట్ చేశారు. దీంతో ఆయన వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ ప్రతినిధి సీఆర్ కేశవన్ తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. రాహుల్ గాంధీ ఒక అసహ్యకరమైన, జుగుప్సాకరమైన వ్యక్తి అని ఆయన విమర్శించారు. రాహుల్ నిరాధార, పేలవ ఆరోపణలు చేసి చివరకు నవ్వులపాలవుతారని, అది ఆయనకు అలవాటేనని కేశవన్ ట్వీట్ చేశారు. వాస్తవానికి 2023 మార్చిలో యూకేలో భారత ప్రజాస్వామ్యం గురించి రాహుల్ దిగజారి మాట్లాడారని విమర్శించారు. దేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం కోరింది రాహులేనని మండిపడ్డారు.నాడు రాహుల్ మాట్లాడిన వీడియోను ఆయన షేర్ చేశారు. కాంగ్రెస్ నాయకత్వానికి ఫోరం ఆఫ్ డెమోక్రటిక్ లీడర్స్ ఇన్ ద ఏషియా పసిఫిక్‌తో సంబంధాలు ఉన్నాయని, అంతేకాకుండా జార్జ్ సోరోస్ ఫౌండేషన్ నుంచి కాంగ్రెస్‌కు నిధులు కూడా అందాయని ఆయన ఆరోపించారు. అలాగే రాహుల్ విదేశీ పర్యటనలపైనా ఆయన విమర్శలు చేశారు. 'రాహుల్ ఎందుకు రహస్యంగా విదేశీ పర్యటనలకు వెళ్తారు? విదేశాల్లో వ్యక్తులను ఆయన ఎందుకు రహస్యంగా కలుస్తారు? అసలు ఆయన అజెండా ఏమిటి?' అని కేశవన్ ప్రశ్నించారు.

మహారాష్ట్రలో ఆహార కల్తీపై ఎఫ్‌డీఏ కొరడా.. 9 కోట్ల విలువైన సరుకు సీజ్

ఇంటర్నెట్ డెస్క్:

మహారాష్ట్రలో ఆహార కల్తీపై ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) కొరడా ఝళిపించింది. కల్తీకి పాల్పడుతున్న 19 వ్యాపార సంస్థల లైసెన్సులను ఎఫ్‌డీఏ సస్పెండ్ చేసింది. లైసెన్సులు రద్దయిన వ్యాపార సంస్థల్లో పతంజలి ఆయుర్వేద్ కూడా ఉంది. అంతేకాకుండా రూ.9 కోట్ల విలువైన సరుకును కూడా సీజ్ చేసింది. స్పెషల్ ఫెస్టివ్ సీజన్‌లో భాగంగా ఏడు డివిజన్లలోని 114 చోట్ల ఎఫ్‌డీఏ సోదాలు చేసింది. 3.53 లక్షల కిలోల విలువైన కల్తీ సరుకును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో పతంజలి ఆయుర్వేద్ డిస్ట్రిబ్యూటర్ అయిన ఎంఎస్ దివ్యా మహావితారక్ నుంచి 2,279.7 లీటర్ల నెయ్యిని సీజ్ చేశారు. ఆ సరుకు విలువ రూ.20.20 లక్షలు. ఛత్రపతి సంభాజీనగర్‌లో ఆ సరుకును సీజ్ చేశారు.ఆహార భద్రత ప్రమాణాల చట్టం 2006 నిబంధనలను ఉల్లంఘించడంతో పాటు ఆహార కల్తీకి పాల్పడిన 19 వ్యాపార సంస్థల లైసెన్సులను సస్పెండ్ చేశామని అధికారులు తెలిపారు. ముంబై, అమరావతి, ఛత్రపతి శంభాజీనగర్‌లోని నమ్కీన్, స్వీట్‌మీట్, స్పైసీ తయారీ యూనిట్లలో సోదాలు చేశామని చెప్పారు. తయారీ యూనిట్లలో కంపెనీలు శుభ్రతను పాటించడం లేదని కనుగొనట్లు వెల్లడించారు. అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో ఆహార ఉత్పత్తి చేస్తున్నారని వివరించారు. అలాగే థానె జిల్లా భివండిలోని అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్‌లో 1,44,218 కిలోల వంటనూనెను కూడా సీజ్ చేశామని పేర్కొన్నారు. సతారాలో అమిన్ ట్రేడర్స్ నుంచి 20,560 కిలోల బియ్యం, పప్పు ధాన్యాలు, బెల్లంతో పాటు ఇతర ఆహార వస్తువులను స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

కేసీఆర్ హయాంలో తెలంగాణ సొత్తును కొల్లగొట్టారు.. మంత్రి పొంగులేటి ధ్వజం

ఖమ్మం జిల్లా,

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తొమ్మిదిన్నరేళ్లు తెలంగాణను ఏలి పేదోళ్ల కష్టాలను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. వారి స్వార్థానికి, స్వలాభానికి రాష్ట్ర సొత్తును ఆ దొరలు కొల్లగొట్టి, ప్రజలను పేదవాళ్లుగా చేశారని ఆగ్రహించారు. ఈరోజు (మంగళవారం) ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ తెల్దారుపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.

మరిన్ని ఉద్యోగాలను కల్పిస్తాం..

పొర్లు దండాలు పెట్టుకుంటూ ప్రతిపక్షాల నేతలు తమ ప్రభుత్వం గురించి విమర్శలు చేస్తున్నారని మంత్రి పొంగులేటి దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో రైతులు వరి సాగు వేస్తే ఉరే అన్నారని.. తమ ప్రభుత్వం అన్నదాతలు పండించిన పంటకు బోనస్ ఇచ్చి ఆదుకుందని వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి పేదింటికి సంక్షేమ కార్యక్రమాలను అందజేస్తోందని వెల్లడించారు. తమ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని అన్నారు. ఇప్పటికే 74 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. మళ్లీ మరిన్ని ఉద్యోగాలను కల్పిస్తామని భరోసా కల్పించారు.

అన్ని గ్రామాల్లో భూసర్వే చేయాలి..

రాష్ట్రంలో 8 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదలకు ఇచ్చామని మంత్రి పొంగులేటి తెలిపారు. 120 సంవత్సరాల క్రితం భూముల సర్వేలు జరిగాయని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి అంగుళం సర్వే చేసి భూములు ఉన్న వారికి పూర్తి భరోసా కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. పాలేరు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో భూసర్వే చేయాలని కలెక్టర్‌ను ఆదేశించామని అన్నారు. మ్యాపులతో కూడిన సర్వేతో ఆధార్ ఎలా ఉందో.. భూదార్ కూడా అలానే ఉండేలా ప్రతి భూస్వామికి ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

రూ.21,800 కోట్ల మెట్రో పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన, ప్రారంభోత్సవం



పుణె,

మహారాష్ట్రలోని పుణె మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన రూ.21,800 కోట్ల విలువైన పనులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. పుణె మెట్రో మూడో లైన్ (పింక్ లైన్)ను మోదీ ఇవాళ (మంగళవారం) వర్చువల్‌గా ప్రారంభించారు. దాదాపు 23 కిలోమీటర్ల పొడవైన ఈ మెట్రో మార్గం ద్వారా నగరంలోని ప్రముఖ ఐటీ హబ్ హింజేవాడి నుంచి శివాజీనగర్ వరకు మెట్రో కనెక్టివిటీ అందుబాటులోకి రానుంది. రూ.8,300 కోట్లకు పైగా వ్యయంతో దీనిని నిర్మించారు. కాగా, మాన్ నుంచి డిస్ట్రిక్ట్ కోర్టు మెట్రో స్టేషన్ వరకు ఈ కారిడార్ విస్తరించి ఉంది. ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు, నిత్యం కార్యాలయాలకు వెళ్లే ప్రయాణికులకు ఉపయోగపడనుంది.అలాగే, రోడ్డు మార్గంలో ప్రయాణించే వారిపై ఒత్తిడి తగ్గించడంతో పాటు ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యాన్ని తగ్గించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ మెట్రో లైన్‌లో మరో ప్రత్యేకత కూడా ఉంది. రైళ్లను పూర్తిగా మహిళా రైలు ఆపరేటర్లే నిర్వహించనున్నారు. ఈ మార్గానికి అవసరమైన విద్యుత్‌లో సుమారు 30 శాతాన్ని సౌర విద్యుత్ ద్వారా సమకూర్చాలని ప్రణాళిక రూపొందించారు. ఇదే కార్యక్రమంలో పుణె మెట్రో రెండో దశ విస్తరణ పనులకూ ప్రధాని శంకుస్థాపన చేశారు. సుమారు రూ.13,500 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు కొత్త మెట్రో కారిడార్లను నిర్మించనున్నారు. ఇందులో 2ూ, 2ది, 4, 4ూ మార్గాలు ఉన్నాయి.ఈ విస్తరణలో భాగంగా వనాజ్ నుంచి చాందినీ చౌక్, రామ్‌వాడి నుంచి విత్తల్‌వాడి, ఖరాడి నుంచి ఖడక్‌వాస్లా, నాల్స్‌టాప్ నుంచి మాణిక్‌బాగ్ ప్రాంతాలను మెట్రోతో అనుసంధానించనున్నారు. దీంతో ఖరాడి, మగర్‌పట్టా, హడప్సర్, స్వార్గేట్, వార్జే, పుణె కంటోన్మెంట్ వంటి ప్రాంతాలకు మెట్రో సేవలు విస్తరించే అవకాశం ఉంది. కొత్త మార్గాలను ఇప్పటికే ఉన్న మెట్రో నెట్‌వర్క్‌తో పాటు అంతర్‌నగర బస్సు సేవలకు అనుసంధానించనున్నారు. ఇందుకోసం స్వార్గేట్, నాల్స్‌టాప్, ఖరాడి బైపాస్ వద్ద ఇంటర్‌చేంజ్ సదుపాయాలను ఏర్పాటు చేయనున్నారు. మొత్తంగా పుణె మెట్రో మూడో లైన్ ప్రారంభం, రెండో దశలో నాలుగు కొత్త కారిడార్లకు శంకుస్థాపనతో నగర ప్రజా రవాణా వ్యవస్థ మరింత విస్తరించనుంది.

తెలంగాణను కరువు రాష్ట్రంగా ప్రకటించాలి: ఎమ్మెల్యే కూనంనేని

ఖమ్మం,

వరి పంటకు ఎకరాకు రూ.30 వేలు, పత్తి, మిర్చి తదితర పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయ కూలీలకు రూ.10 వేల కరువు భత్యం అందించాలని, రేషన్ బియ్యంతో పాటు 16 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని సూచించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరువు సమస్యపై దృష్టి సారించకుండా ఒకరిపై ఒకరు నిందారోపణలు చేసుకుంటున్నాయని కూనంనేని విమర్శించారు. రైతులు పంటలు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వాలు రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ రాష్ట్రానికి రూ.25 వేల కోట్ల కరువు సహాయ నిధిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పర్యటనలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు, జిల్లా నాయకులు దొండపాటి రమేష్, ఎర్రబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హుల ఓట్లు తొలగిస్తే సహించం.. ప్రతి ఓటుకూ లెక్క చెప్పాల్సిందే: మంత్రి ఉత్తమ్ కుమార్

హైదరాబాద్,

: ప్రజాస్వామ్యంలో ప్రజల ఓటు హక్కుతో చెలగాటమాడే అధికారం ఎవరికీ లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) పేరుతో ఓటర్ల జాబితా సవరణ చేపడుతూ అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఓటు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కు అని, ఆ హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన ప్రతి పేరుకు సంబంధించి స్పష్టమైన కారణాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఓటర్ల పేర్లను తొలగించడం సరికాదని, బాధితులకు తమ అభ్యంతరాలను తెలియజేసేందుకు, వివరణ ఇచ్చేందుకు తగిన అవకాశం కల్పించాలని అన్నారు. పొరపాటున తొలగించిన ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రక్రియపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఎన్నికల సంఘం పూర్తి స్పష్టత ఇవ్వాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని, ప్రతి చర్యకు సరైన ఆధారాలు ఉండాలని పేర్కొన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడినట్లు తేలితే వాటిని సరిదిద్దే వరకు ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల రక్షణ కోసం ప్రతిపక్ష పార్టీల మధ్య ఐక్యత అవసరమని అభిప్రాయపడ్డారు.



మహాపాదయాత్ర సక్సెస్.. టీ బీజేపీ చీఫ్‌ను అభినందించిన అమిత్ షా

హైదరాబాద్,

: నగరంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాపాదయాత్ర సక్సెస్ అయిందని.. ఇలా పని చేస్తే తెలంగాణలో అధికారంలోకి వస్తామని పార్టీ శ్రేణులకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. మంగళవారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీజేపీ జిల్లా, డివిజన్ అధ్యక్షులు, జిల్లా ఇన్‌చార్జిలతో మంత్రి అమిత్ షా టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహాపాదయాత్ర సక్సెస్ అయిన నేపథ్యంలో టీ బీజేపీ చీఫ్ రాంచందర్ రావును అభినందించారు. పాదయాత్రలో జన సందోహం చాలా బాగుందని అన్నారు. ప్రజల్లో ఉత్సాహం కనిపిస్తుందని అమిత్ షా పేర్కొన్నారు. హైదరాబాద్‌లో సోమవారం (నవంబర్ 2వ తేదీ) లోక్‌తంత్ర బచావో – అరాచకత హటావో (ప్రజాస్వామ్యాన్ని కాపాడండి –అరాచకత్వాన్ని అంతం చేయండి) పేరిట బీజేపీ ఆధ్వర్యంలో మహాపాదయాత్ర జరిగింది. ఎల్బీ స్టేడియం నుంచి ప్రారంభమైన ఈ మహా పాదయాత్ర.. ఎంజే మార్కెట్ వరకు సాగింది. ఈ పాదయాత్రలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడుతూ.. తెలంగాణలో రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు. ఇండియా కూటమిపై మండిపడ్డారు. సర్‌పై చర్చకు రావాలని విపక్షాలకు అమిత్ షా సవాల్ విసిరారు. సర్‌కు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో విపక్షాలు చేపట్టిన ర్యాలీకి దీటుగా హైదరాబాద్ వేదికగా బీజేపీ ఈ ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో బీజేపీ నేతలు, కార్యకర్తలు, పార్టీ మద్దతుదారులతోపాటు ప్రజలు భారీగా పాల్గొన్నారు. ఈ పాదయాత్ర సక్సెస్ కావడంతో టీ బీజేపీ చీఫ్‌ను కేంద్ర మంత్రి అమిత్ షా అభినందనలతో ముంచెత్తారు.

త్రిపురలో బీఎస్ఎఫ్ జవాన్లపై దాడి.. సీఎం మాణిక్ సాహా ఆగ్రహం

ఇంటర్నెట్ డెస్క్: త్రిపురలో ఘోరం జరిగింది. ముగ్గురు బీఎస్ఎఫ్ జవాన్లపై స్మగ్లర్లు దాడి చేశారు. బోక్సానగర్ పరిధిలోని ఆశబరిలో సోమవారం ఉదయం ఈ దాడి జరిగింది. దాడిలో గాయపడిన జవాన్ల వద్ద నుంచి స్మగ్లర్లు తుపాకులను లాక్కునేందుకు ప్రయత్నించారు.



అంతేకాకుండా ప్రభుత్వ వాహనాన్ని కూడా ధ్వంసం చేశారు. దీంతో ఆ ప్రాంతంలో కొద్దిసేపుఉద్రిక్తత నెలకొంది. జవాన్లపై జరిగిన దాడిని త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా ఎక్స్‌లో తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. దేశ భద్రత కోసం పనిచేస్తున్న జవాన్లపై దాడి ఏమాత్రం సహించరానిదని ఆయన పేర్కొన్నారు. హింసాత్మక ఘటనలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.దాడికి పాల్పడిన వారిని త్వరగా గుర్తించి, వెంటనే పట్టుకోవాలని అధికారులను ఆదేశించానని తెలిపారు. మన భద్రతా సిబ్బందిపై దాడి చాలా ఆందోళనకరమని చెప్పారు. జవాన్లకు తగిన గౌరవం, రక్షణ కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీఎం స్పష్టం చేశారు. కాగా.. జవాన్లపై దాడికి పాల్పడిన దుండగుల్లో ఒకడిని బీఎస్ఎఫ్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. అతడిని హెఫ్ఖుర్ రహమాన్‌గా గుర్తించారు.



ఖమ్మం జిల్లా ఎంపీ రాజ్యసభ సభ్యుడు శ్రీ వద్ది రాజు రవిచంద్ర గారిని కలిసి దళిత బందు గతంలో వచ్చిన వారికి సగం ఇచ్చి సగం రానివారికి వెంటనే మంజూరు చేయాలని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు ఏల వి దళిత రత్న అవార్డు గ్రహీత ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కమిటీ తరపున అన్న గారికి వివరించడం జరిగినది

బోడుప్పల్, చెంగిచెర్ల డివిజన్లలో రూ.1.50 కోట్లతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభం

బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శ్రీకారం





బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ డివిజన్ రాజా లింగం కాలనీ ఫేజ్-2లో రూ.90 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను, చెంగిచెర్ల డివిజన్ పరిధిలోని శివ దుర్గ కాలనీలో రూ.60 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా తోటకూర అజయ్ యాదవ్ గారు మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి కాలనీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ డివిజన్ అధ్యక్షులు పొగుల నర్సింహా రెడ్డి, బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షులు పొగుల దిలీప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుర్రి మహేష్, అసర్ల బీరప్ప ,వైస్ ప్రెసిడెంట్ రసాల కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు బ్రహ్మన్న గౌడ్, కాంగ్రెస్ నాయకుల చేసిన కుర్రి శివ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని అనుకోకుండా కలిసిన డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్: భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ అనుకోకుండా కలిశారు.

ఈ సందర్భంగా ఇరువురు ఆత్మీయంగా పలకరించుకుని రాష్ట్ర రాజకీయ పరిణామాలు, కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న అంతర్గత విభేదాలు, ఇతర రాజకీయ అంశాలపై అనేక విషయాలను చర్చించుకున్నారు.

అనుకోకుండా జరిగిన ఈ భేటీలో రాజకీయ పరిస్థితులపై అభిప్రాయాలను పంచుకుంటూ కొంత సమయం సంభాషణ సాగించారు.

డా. బరిగెల శివ
జై భీమ్ టీవీ ఫౌండర్ ఉ చైర్మన్ । ప్రజాదరణ పార్టీ వ్యవస్థాపకులు



వచ్చే బోనాల నాటికి ఇందిరమ్మ టవర్స్ పూర్తి

ఇందిరమ్మ ఇండ్లకు మరిన్ని భూములను గుర్తిస్తున్నాం

హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్

ఈ లాటరీ ద్వారా నాలుగు నియోజకవర్గాల్లో 1920 ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికలి

14 నియోజకవర్గాల్లో ఖాళీల భర్తీకి నేడు బుధవారం మరోసారి లాటరీ

హైదరాబాద్, నవంబర్ 3

హైదరాబాద్ లో సొంతంగా ఇండ్లు నిర్మించుకోడానికి భూములు కలిగి ఉండి అర్హులైన వారికి కూడా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని జిల్లా ఇన్ ఛార్జి మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు ప్రకటించారు. పేదల సొంత ఇంటికలను నిజం చేయడానికి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 5500 ఇండ్లను మంజూరు చేసిందని, అయితే హైదరాబాద్ వంటి మహానగరంలో స్థలాల లభ్యత తక్కువగా ఉన్నందున, ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు వందల కోట్ల రూపాయల విలువ చేసే భూములను పేదల నివాసాల కోసం వినియోగిస్తూ ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. గోషామహల్, ముషీరాబాద్, ఎల్.బి.నగర్, చంద్రాయణ గుట్ట అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ కేటాయింపు లాటరీని మంగళవారం నాడు శాసనసభ్యులు శ్రీ రాజాసింగ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. పూర్తి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ఈ-లాటరీ విధానంలో ఈ నియోజకవర్గాల్లో నిర్మించనున్న 1920 ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ రోజు లాటరీ తీసిన ప్రాంతాల్లో ఇండ్లనిర్మాణ పనులకు త్వరలోనే భూమి పూజ నిర్వహిస్తామన్నారు. పేద ప్రజల సొంత ఇంటి





కలను నిజం చేసే ప్రతిష్టాత్మకమైన కార్యక్రమానికి ఆర్టీసీ భూములను కూడా ఇచ్చామని అలాగే పోలీసు శాఖ కు చెందిన భూములను సైతం వినియోగిస్తున్నామన్నారు. మొత్తం లక్ష ఇండ్ల నిర్మాణాలను చేపట్టేందుకు అనువైన భూములన్నిటినీ కూడా సేకరిస్తున్నామని ఇది ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. వచ్చే బోనాల నాటికల్లా గృహ ప్రవేశాలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గోషామహల్ శాసనసభ్యులు శ్రీ రాజాసింగ్ గారు మాట్లాడుతూ ఏ నియోజకవర్గంలో నివసిస్తున్న పేదలకు ఆనియోజకవర్గంలోనే సొంత ఇంటి వసతి కల్పించాలన్న ప్రభుత్వ సంకల్పం చాలా మంచిదన్నారు. నియోజకవర్గంలో ఇంకా అనేక చోట్ల గృహనిర్మాణాలకు అనువైన భూములను గుర్తిస్తున్నామని ఉన్నాయని వాటిలో కూడా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ వీపి గౌతం మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికి సొంత ఇంటి వసతిని కల్పించేంతవరకు ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ నిర్మాణాలను నిరంతరం చేపడతామని అన్నారు. అవుటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న మరో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించారు. ఈ ఇండ్ల నిర్మాణాల్లో లబ్ధిదారులను కూడా భాగస్వామ్యులను చేసి, వారి పర్యవేక్షణలో నిర్మాణపు పనులు పూర్తి కావాలన్న ఉద్దేశ్యంతోనే నామమాత్రంగా ఆరు లక్షల రూపాయల ధరను నిర్ధారించామన్నారు. బహిరంగ మార్కెట్ లో 40-50 లక్షల విలువ చేసే ఇంటిని నామమాత్రపు ధరకే అందించడమే కాకుండా, రిజిస్ట్రేషన్ కూడా ఉచితంగా చేయాలని నిర్ణయించామన్నారు. ఇండ్ల కేటాయింపు ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, ఎలాంటి అనుమానాలకు తావివ్వకుండా ఈ-లాటరీ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. ఈ లాటరీ లో ఎంపికైన వారికి వెనువెంటనే ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం చేరే విధంగా చర్యలు తీసుకున్నామని వివరించారు

నేడు బుధవారం మాప్ అప్ లాటరీ

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ లో ఇండ్ల కోసం పైలట్ ప్రాజెక్టు లో భాగంగా ఇప్పటికే లాటరీ ద్వారా ఇండ్ల కేటాయింపు పూర్తి అయిన 16 నియోజకవర్గాల్లో, క్షేత్ర స్థాయి పర్యటనల్లోనూ, ఇతర కారణాల్లోనూ రద్దు అయిన ఇండ్లను మాప్ అప్ లాటరీ ద్వారా లబ్ధిదారులకు నవంబర్ నాలుగో తేదీ బుధవారం నాడు చేపట్టనున్నారు. గతంలో 16 నియోజకవర్గాల్లో ఇండ్లను కేటాయించగా, వాటిలో 14 నియోజకవర్గాల్లో వివిధ కారణాలతో సుమారు 1700 ఇండ్లు ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారి జాబితాలోని పేర్ల తోటే ఈ-లాటరీ నిర్వహిస్తున్నారు.

దేవరకద్ర నియోజకవర్గం కరువు నేపథ్యంలో తాగునీరు, వ్యవసాయం గ్రామీణ ఉపాధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి ఎమ్మెల్యే జియంఆర్ గారు

ఎల్ నినో, కరువు పరిస్థితులపై దేవరకద్ర ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి జీఎంర్ గారుఈ సమావేశంలో ప్రధానంగా రానున్న రోజుల్లో ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ పరిస్థితులు, కరువు ముప్పు, వ్యవసాయ రంగంపై వాటి ప్రభావం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన, తాగునీటి అవసరాలు తదితర కీలక అంశాలపై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే గారు సమగ్రంగా, సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో అధికారులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని, కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎల్ నినో ప్రభావం, లోటు వర్షపాతం నమోదైన నేపథ్యంలో, వాటి పరిస్థితులపై గ్రామస్థాయిలో ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే జియంఆర్ గారువాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకునేలా రైతులకు సంబంధిత శాఖల అధికారులు తగిన సూచనలు, సలహాలు అందించాలన్నారు.రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో రైతులకు వ్యవసాయంలో నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను





కోరారు. అలాగే తక్కువ నీరు అవసరమయ్యే ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకునే విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.వ్యవసాయ శాఖ అందిస్తున్న పథకాలు, ప్రోత్సాహకాలు, రైతులకు ఉపయోగపడే ప్రత్యామ్నాయ సాగు విధానాలను గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.కరువు పరిస్థితుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి సమస్యలు తలెత్తకుండా ఉపాధి హామీ పథకం ద్వారా అవసరమైన పనులను గుర్తించి ముందస్తు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గారు.అలాగే కరువు నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులను సమర్థవంతంగా అమలు చేస్తూ అర్హులైన కూలీలకు పని కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా ఈ సమావేశంలో వ్యవసాయ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, వైద్య ఆరోగ్య, విద్యుత్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, పశు సంవర్ధక, ఉద్యానవన శాఖలకు చెందిన అధికారులతో ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా చర్చించారు.ఆయా శాఖల ద్వారా ప్రస్తుతం చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు,



అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, రైతులు మరియు గ్రామీణ ప్రజలకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, రానున్న రోజుల్లో చేపట్టనున్న కార్యాచరణ గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ప్రతి శాఖ ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలు, ప్రభుత్వ పథకాల అర్హతలు, వాటిని పొందేందుకు అనుసరించాల్సిన విధానాలు, అందుబాటులో ఉన్న ప్రోత్సాహకాల గురించి ప్రజాప్రతినిధులకు, రైతులకు, గ్రామీణ ప్రజానీకానికి వివరించాలని ఎమ్మెల్యే గారు అధికారులకు సూచించారు.ముఖ్యంగా ఎల్ నినో, కరువు పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయం, తాగునీరు, విద్యుత్, పశుసంవర్ధక, గ్రామీణ ఉపాధి వంటి కీలక శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.కరువు సంబంధించి ప్రజలకు ముందస్తు సమాచారం అందించడం, సమస్యలను ముందుగానే గుర్తించడం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడం ద్వారా రానున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని ఎమ్మెల్యే జియంఆర్ గారు తెలిపారు.ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని, దేవరకద్ర నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే గారు ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి గారు, ఎంపీడీఓ లు, అగ్రికల్చర్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, హార్టికల్చర్, వెటర్నరీ అధికారులు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా దేవరకద్ర నియోజకవర్గం

అంబేద్కర్ సచివాలయంలో ఎస్ఓజ కార్యదర్శి నవీన్ నికోలస్ ఐపిఎస్‌తో డాక్టర్ బరిగెల శివ భేటీ

హైదరాబాద్:

తెలంగాణ సచివాలయంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఎస్ఓజ కార్యదర్శి నవీన్ నికోలస్ ఐపిఎస్‌ను జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ అనుకోకుండా కలిశారు.

ఈ సందర్భంగా ఇద్దరూ ఆత్మీయంగా పలకరించుకుని అనేక విషయాలపై మాట్లాడుకున్నారు. వివిధ అంశాలపై అభిప్రాయాలను పంచుకుంటూ కొంత సమయం పరస్పర సంభాషణలో గడిపారు.

అనుకోకుండా జరిగిన ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగింది.

డా. బరిగెల శివ
జై భీమ్ టీవీ ఫౌండర్ ఉ చైర్మన్ । ప్రజాదరణ పార్టీ వ్యవస్థాపకులు





RNI.No. TELTEL/2010/32434
ఆవేదన నేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

ప్రజాగళమే ప్రజాస్వామ్యానికి బలం



ప్రజల ఆందోళనలకు పరిష్కారాలు చూపడమే పాలకుల బాధ్యత.. నిరసనలను అణచివేయడం కాదు! రాజ్యాంగ హక్కులకు రక్షణ, సంస్థల విశ్వసనీయత, పాలనలో పారదర్శకతే ప్రజాస్వామ్యానికి పునాదులు'. ప్రజాస్వామ్యంలో ప్రజలే కేంద్ర బిందువు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగాలి. వారి హక్కులకు భరోసా కల్పించాలి. వారి ప్రశ్నలకు జవాబులు చెప్పాలి. కానీ ప్రజలు తమ సమస్యలపై గళమెత్తినప్పుడు, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించినప్పుడు పాలకుల స్పందన ఎలా ఉంటుందన్నదే ప్రజాస్వామ్య విలువలకు అసలైన పరీక్ష. నిరసనలను ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగంగా గుర్తించి, వాటి వెనుక ఉన్న కారణాలను విశ్లేషించాల్సిన ప్రభుత్వాలు.. వాటిని పాలనకు ఎదురైన సవాలుగా భావిస్తే ప్రజలకు, పాలకులకు మధ్య దూరం పెరుగుతుంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రజా ఉద్యమాలు, వాటిపై ప్రభుత్వ స్పందన ప్రజాస్వామ్య వ్యవస్థల పనితీరుపై పలు ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. పరీక్షల నిర్వహణలో పారదర్శకత కోరుతూ విద్యార్థుల ఆందోళనలు, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై అభ్యంతరాలు వేర్వేరు అంశాలుగా కనిపించినా.. వాటి వెనుక ఉన్న ప్రధాన ప్రశ్న వ్యవస్థల విశ్వసనీయతకు సంబంధించినదే. సంఘాలుచూడండి ూశ్రీంశీ =ముఎ – బహుముఖ ప్రతిభాశాలి డా. సత్యనారాయణ ూఎజవతీఅంవఎవత్ మరిన్ని కనుగొనండి పథకాలు చూడండి రాజకీయాలు చూడండి సంఘాలు చూడండి విద్యార్థుల భవిష్యత్తు, పౌరుల ఓటు హక్కు వంటి కీలక అంశాల్లో సందేహాలు తలెత్తినప్పుడు వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, సంబంధిత సంస్థలపై ఉంటుంది. ప్రజల ఆందోళనలకు సమాధానాలు చెప్పడం, లోపాలుంటే సరిదిద్దడం, పారదర్శకతను పెంపొందించడం ద్వారానే వ్యవస్థలపై విశ్వాసాన్ని నిలబెట్టుకోగలరు. ప్రజాస్వామ్యంలో అసమ్మతికి చోటుండాలి.. నిరసనలకు విలువుండాలి.. ప్రజల గొంతు వినిపించే స్వేచ్ఛకు భరోసా ఉండాలి. ఎందుకంటే ప్రజల విశ్వాసమే ప్రజాస్వామ్యానికి అసలైన పునాది.ప్రజాస్వామ్యం కేవలం ఎన్నికల నిర్వహణకు, ప్రభుత్వాల ఏర్పాటుకు మాత్రమే పరిమితం కాదు. రాజ్యాంగ సంస్థలు స్వతంత్రంగా, నిష్పాక్షికంగా పనిచేస్తున్నాయనే విశ్వాసం ప్రజల్లో ఉండాలి. ఎన్నికల సంఘం వంటి సంస్థల నిర్ణయాలపై సందేహాలు వ్యక్తమైనప్పుడు వాటిని నివృత్తి చేసేందుకు తగిన వివరణలు ఇవ్వాలి. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంపొందించాలి. అభ్యంతరాలను పరిశీలించి, తప్పులున్నట్లు తేలితే సరిదిద్దాలి. ఆరోపణలు వచ్చినంత మాత్రాన అవి నిజమని నిర్ధారించలేం. అదే సమయంలో వాటిని ఆధారాలతో పరిశీలించకుండా తోసిపుచ్చడమూ సరికాదు. రాజ్యాంగతెలుసుకోండి ూశ్రీంశీ =ముఎ – టెక్ రంగంలో సంక్షోభం ప్రజాస్వామ్య సంస్థల విశ్వసనీయత వాటి అధికారాలపైనే కాకుండా, వాటి పనితీరుపై ప్రజలకు ఉండే నమ్మకంపైనా ఆధారపడి ఉంటుంది. అందుకే సందేహాలను నివృత్తి చేయడం, వాస్తవాలను వెల్లడించడం, అవసరమైన దిద్దుబాట్లు చేపట్టడం అత్యంత ముఖ్యం. భారత రాజ్యాంగం పౌరులకు భావప్రకటన స్వేచ్ఛను, శాంతియుతంగా సమావేశమయ్యే హక్కును కల్పించింది. ప్రభుత్వ విధానాలతో విభేదించడం, నిర్ణయాలను ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో సహజమైన ప్రక్రియ. అసమ్మతిని వ్యక్తం చేసే అవకాశమే లేని వ్యవస్థలో ప్రజాభిప్రాయానికి విలువ తగ్గిపోతుంది. అందుకే శాంతియుత నిరసనలను ప్రజాస్వామ్యానికి ముప్పుగా చూడకూడదు. అయితే నిరసనల పేరుతో హింసకు పాల్పడటం, ప్రజా ఆస్తులకు నష్టం కలిగించడం, సాధారణ పౌరుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించడం కూడా సమర్థనీయం కాదు. శాంతిభద్రతలను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యతే. అయితే ఆ పేరుతో పౌరుల రాజ్యాంగ హక్కులకు భంగం కలగకుండా చూడాలి. నిరసనలపై విధించే ఆంక్షలు చట్టబద్ధంగా, అవసరానికి అనుగుణంగా ఉండాలి. నిరసనకారుల డిమాండ్లను వినకుండా నిర్బంధాలతో సమస్యను పరిష్కరించాలనుకోవడం తాత్కాలిక ఫలితాలకే పరిమితమవుతుంది. ఆందోళనలను తాత్కాలికంగా నిలువరించగలిగినా, వాటికి కారణమైన సమస్యలను పరిష్కరించకపోతే అసంతృప్తి కొనసాగుతుంది. రాజకీయాలుచూడండి ూశ్రీంశీ =ముఎ – కరవుపై ముందస్తు మేలుకొలుపు ూఎజవతీఅంవఎవత్ మరిన్ని కనుగొనండి రాజ్యాంగ తెలుసుకోండి మ్యాప్‌లు చూడండి సిటీ గైడ్స్ చూడండి ప్రజల గొంతును వినడం, వారి ఆవేదనను అర్థం చేసుకోవడం, చర్చల ద్వారా పరిష్కారాలను అన్వేషించడమే ప్రజాస్వామిక పాలన లక్షణం. విద్య, ఉపాధి, సమాన అవకాశాలపై యువత ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు వచ్చినా, ఫలితాలపై సందేహాలు వ్యక్తమైనా వాటిని తీవ్రంగా పరిగణించాలి. విద్యార్థుల శ్రమ, సమయం, భవిష్యత్తుతో ముడిపడిన అంశాల్లో నిర్లక్ష్యానికి తావుండకూడదు. వారి ఆందోళనలను రాజకీయ ప్రేరేపణగా కొట్టిపారేయకుండా వాస్తవాలను పరిశీలించాలి. తప్పులు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. వ్యవస్థలో లోపాలుంటే సరిదిద్దాలి. ప్రజా ఉద్యమాలకు రాజకీయ పార్టీలు మద్దతు తెలపడం ప్రజాస్వామ్యంలో సహజమే. అయితే ప్రతి నిరసన వెనుక రాజకీయ కుట్ర ఉందని భావించడం ఎంతవరకు సరికాదో, ఉద్యమాల పేరుతో జరిగే ప్రతి చర్యను సమర్థించడం కూడా అంతే సరికాదు. ఉద్యమాల డిమాండ్లు, వాటికి సంబంధించిన ఆధారాలను నిష్పాక్షికంగా పరిశీలించాలి. సంఘాలుచూడండి ూశ్రీంశీ =ముఎ – బ్యాంకు ఖాతాల్లో సొమ్ము భద్రమేనా? రాజకీయ ప్రయోజనాల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యమివ్వాలి.

ఎగుమతిదారులకు ప్రోత్సాహకాలు..!

యుఎస్ టారిఫ్‌ల వేళ కేంద్రం కసరత్తు

న్యూఢిల్లీ :

భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీగా విధించిన టారిఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వడానికి కేంద్రం కసరత్తు చేస్తోంది. ట్రంప్ టారిఫ్‌లతో ఎగుమతిదారుల్లో తీవ్ర ఆందోళనలు నెలకొన్న విషయం తెలిసిందే.



ఈ నేపథ్యంలోనే భారత ఎగుమతిదారులకు మద్దతునిచ్చేలా ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టనుందని రిపోర్టులు వస్తోన్నాయి. రష్యా చమురును కొనుగోలు చేస్తోందనే అక్కసుతో భారత్‌పై ట్రంప్ 50 శాతం టారిఫ్‌లను విధించిన విషయం తెలిసిందే. ఈ అధిక టారిఫ్‌ల వల్ల వస్త్రాలు, జౌళి ఉత్పత్తులు, ఆభరణాలు, రత్నాలు, వ్యవసాయ, మత్స్య సంబంధిత ఉత్పత్తుల ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడుతోన్న నేపథ్యంలో కేంద్రం ప్రోత్సాహక చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం. ఇందులో భాగంగా చిన్న ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న ద్రవ్య పరిమితులను పరిష్కరించాలని కేంద్రం యోచన. అదే విధంగా కంపెనీలపై నిర్వహణ భారం తగ్గించేలా చర్యలు తీసుకోవడంతో పాటుగా ఎగుమతులకు సంబంధించిన రంగాల్లో ఉద్యోగ భద్రతను కల్పించడం, ఎగుమతుల కోసం కొత్త మార్కెట్లను అన్వేషణకు మద్దతునిచ్చేలా కేంద్రం ప్రణాళికలు రూపొందిస్తోందని సమాచారం. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25 మొత్తం ఎగుమతుల్లో అమెరికా వాటా దాదాపు 20 శాతంగా ఉంది.

ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్‌బ్యాంక్ వాటా తగ్గింపు

2.15 శాతం వాటా విక్రయం

బెంగళూరు : ద్విచక్ర విద్యుత్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్‌లో జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంక్ 2.15 శాతం వాటాలను విక్రయించింది. దీంతో సాఫ్ట్‌బ్యాంక్ తన హోల్డింగ్ వాటాను 17.83 శాతం నుంచి 15.68 శాతానికి కుదించుకుందని ఓలా ఎలక్ట్రిక్ గురువారం రెగ్యూలేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. జూలై 15 నుండి సెప్టెంబర్ 2 మధ్య జరిగిన వరుస విక్రయాల్లో ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్‌లోని కొన్ని ఈక్విటీ షేర్లను విక్రయించిందని పేర్కొంది. 2025 జూన్ 30 నాటికి ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్ బ్యాంక్ 17.83 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఇది 78.65 కోట్ల ఈక్విటీ షేర్లలో 17.83 శాతం వాటాకు సమానం. మార్కెట్ల ముగింపునకు కొద్ది సేపు ముందు ఓలా ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు ఓలా ఎలక్ట్రిక్ షేర్లు 7 శాతం పతనమై రూ.64.49 వద్ద ముగిశాయి. 350సిసి లోపు ఇంజన్ సామర్థ్యం కలిగిన ద్విచక్ర వాహనాలపై జిఎస్‌టిని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం ఓలా ఎలక్ట్రిక్ షేర్లపై ఒత్తిడిని పెంచింది.

కంపెనీలు జిఎస్‌టి ఫలాలను బదిలీ చేయాలి

ప్రతీ రూపాయి వినియోగదారుడికి చేరాలి

వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్

న్యూఢిల్లీ :

జిఎస్‌టి కౌన్సిల్ తగ్గించిన పన్ను రేట్లను కంపెనీలు వినియోగదారులకు బదిలీ చేయాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. జిఎస్‌టి తగ్గింపు ద్వారా ఆదా అయిన ప్రతీ రూపాయిని వినియోగదారులకు అందించాలన్నారు. అదే విధంగా దేశీయ ఉత్పత్తులకు ఎక్కువ ప్రచారం కల్పించాలని సూచించారు. భారతీయుల కష్టార్జితంతో ఇక్కడి భూమిలో పండిన ఉత్పత్తులకు మద్దతును అందించాలన్నారు. స్వదేశీ ఉత్పత్తులు దేశంలోని ప్రతీ మూలకు చేరినప్పుడు అవి ఆర్థిక విలువతో పాటు దేశ స్వావలంబనను సూచిస్తాయన్నారు. జిఎస్‌టి శ్లాబులను 5, 18 శ్లాబులకు పరిమితం చేస్తూ బుధవారం జిఎస్‌టి కౌన్సిల్ తీర్మాణం చేసిన విషయం తెలిసిందే. కొత్త పన్ను రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి పియూష్ గోయల్ తగ్గిన రేట్లను వినియోగదారులకు బదిలీ చేయాలని కంపెనీలకు, విక్రేతలకు సూచించారు.

రుణాల విస్తరణకు డిమాండ్ : ఎస్‌బిఐ ఛైర్మన్

జిఎస్‌టి కౌన్సిల్ పన్ను రేట్లను 5 శాతం, 12 శాతానికి పరిమితం చేయడం పరోక్ష పన్ను సంస్కరణల్లో ఒక మైలురాయి అని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి అన్నారు. గతంలో 12 శాతం, 18 శాతం పన్ను విధించబడిన గృహోపకరణాలు ఇప్పుడు 5 శాతంలోకి వచ్చాయన్నారు. ఇది తక్కువ ఆదాయం కలిగిన వారికి ఉపశమనం అందిస్తుందన్నారు.. ఎక్కువ వినియోగ శక్తితో, డిమాండ్, రుణ విస్తరణ పెరిగి ఆర్థిక వృద్ధికి దోహదం చేయనుందని సిఎస్ శెట్టి అన్నారు. బీమా రంగం తక్కువ ప్రీమియంతో మెరుగైన రక్షణ కవరేజీ సహా బీమా వినిమయం విస్తరణకు దోహదం చేయనుందన్నారు. రాబోయే త్రైమాసికాల్లో జిడిపి వృద్ధికి సానుకూల ప్రభావం చూపుతుందన్నారు.

నిర్మాణ వ్యయం తగ్గనుంది : అన్‌రాక్

కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టిలో మార్పులు చేస్తూ తీసుకున్న నిర్ణయం ద్వారా రియల్ ఎస్టేట్‌కు ఊతం లభించనుందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. నిర్మాణ రంగంలోని పలు వస్తువుల ధరలకు సంబంధించిన శ్లాబులను మార్చడం ద్వారా ముడి సరుకుల వ్యయం తగ్గనుందని ఆన్‌రాక్ గ్రూప్ ఛైర్మన్ అనుజ్ పూరి పేర్కొన్నారు. సిమెంట్‌పై పన్నులు తగ్గడం ద్వారా నిర్మాణ వ్యయం 3-5 శాతం వరకు తగ్గనుందన్నారు.




RNI.No. TELTEL/2010/32434
ఆవేదన నేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

ప్రభావం చూపని జిఎస్‌టి శ్లాబుల తగ్గింపు

ముంబయి :

వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) శ్లాబుల తగ్గింపు మార్కెట్లలో ఉత్సాహాన్ని నింపలేకపోతోంది. ఆర్థిక వ్యవస్థలో ఉన్న బలహీనతలు, అమెరికా టారిఫ్‌ల భయాలు ఇప్పటికీ ఇన్వెస్టర్లను వెంటాడుతున్నాయి. జిఎస్‌టి శ్లాబులను 5, 12 శాతాలకు తగ్గించడం ద్వారా మార్కెట్లు పరుగులు పెడతాయని ప్రభుత్వ వర్గాలు ఊహించినప్పటికీ.. ఆచరణలో భిన్నంగా ట్రేడింగ్ అవుతోన్నాయి. గురువారం, శుక్రవారం సెషన్‌లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాయి. మరోవైపు డాలర్‌తో రూపాయి మారకం విలువ రోజు రోజుకు పడిపోతూ చరిత్రలోనే ఎప్పుడూ లేని కనిష్ట స్థాయి 88.27కు దిగజారింది. విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడంతో వారాంతం సెషన్‌లో సెన్సెక్స్, నిఫ్టీలు మిశ్రమంగా నమోదయ్యాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 7.25 శాతం తగ్గి 80,710.76 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 7 పాయింట్లు పెరిగి 24,641 వద్ద నమోదయ్యింది. ఇంతక్రితం సెషన్‌లోనూ సెన్సెక్స్ 150 పాయింట్ల ర్యాలీతో సరిపెట్టుకుంది. వారాంతం సెషన్‌లో బిఎస్ఇలో మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండిస్టీస్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ఉండగా.. ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ షేర్లు అధికంగా నష్టపోయాయి. నిఫ్టీలో మిడ్ క్యాప్ 0.20 శాతం, స్మాల్ క్యాప్ 0.19 శాతం చొప్పున పెరిగాయి. ఆటో రంగం 1.125 శాతం, లోహ రంగం 0.68 శాతం, మీడియా 0.59 శాతం చొప్పున పెరగ్గా.. ఐటి రంగం ఏకంగా 1.44 శాతం నష్టపోయింది. ఇదే బాటలో ఎఫ్ఎంసిజి 1.42 శాతం, రియాల్టీ 1.16 శాతం చొప్పున ప్రతికూలతను ఎదుర్కొన్నాయి.



దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ లకు సుప్రీం కోర్ట్ గుడ్ న్యూస్...

పెన్ను పట్టిన,వీడియో కెమెరా పట్టి తమ విధులు రోజు వారి వార్త, న్యూస్ ప్రసారాలు నిర్వహిస్తున్నా వారందరు జర్నలిస్ట్ లిస్టులే.!!సుప్రీం కోర్ట్

న్యూఢిల్లీ నవంబర్ 3(ఇండియా 24 న్యూస్)



ఇకపై కావాలనే కక్ష తో రాజకీయ నాయకులు,అక్రమ సంపాదన దందాలు చేసే వారు,వివిధ ప్రభుత్వ శాఖల్లో అవినీతి అక్రమాలకు పాల్పడే వాళ్ళ బాగోతలపై నిజాలను నిర్భయంగా వార్త రాసిన, న్యూస్ ప్రసారాలు చేసిన జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు చెల్లనేరావు:సుప్రీం కోర్ట్

శాటిలైట్ ఛానెల్స్,యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్,ప్రింట్ మీడియా సంస్థల్లో పని చేసే జర్నలిస్ట్ లు ఆయా సంఘాల్లో సభ్యత్వం ఉన్న వారు అక్రమ కేసుల లేక నిజ నిరూపణ కేసుల అనేది ఆయా సంఘాల ద్వారా పరిష్కారం కొరకు 7రోజుల్లో నిర్ణయం తీసుకున్నే హక్కులు జర్నలిస్ట్ సంఘాలకే ఉంటుందని,వాళ్ళను కాదని అక్రమ కేసులు పెట్టిన వాళ్ళపై,అట్టి పోలీస్ లపై వేట తప్పదు:సుప్రీం కోర్ట్-


ఆడబిడ్డల ఆర్థిక సాధికారతే.. తెలంగాణ అభివృద్ధికి పునాది

మహిళా పారిశ్రామికవేత్తల కలలకు రెక్కలు తొడిగేందుకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి



లక్ష్యానికి అనుగుణంగా మహిళా పారిశ్రామికవేత్తల ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ జెజుజుజును ఏర్పాటు చేశాము డిసెంబర్ 7-9 వరకు హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సుమ్మిట్ -2026 కి ముందుగా నేడు సచివాలయంలో తొలి సమావేశాన్ని నిర్వహించాము.వె హబ్ సీఈఓ సీతా పల్లాచోళ్ల గారి కన్వీనర్ గా పాలసీ, పెట్టుబడులు, పారిశ్రామికీకరణ, కార్పొరేట్ భాగస్వామ్యాలపై ప్రత్యేక దృష్టితో ఈ కౌన్సిల్ పనిచేయనుంది
పల్లెల్లోని స్వయం సహాయక సంఘాల నుండి మహానగరాల్లోని స్టార్టప్ ల వరకు ప్రతి మహిళా వ్యాపారవేత్తకు అండగా నిలబడతాంమహిళా పారిశ్రామికతను కేవలం సంక్షేమంగా కాదు, రాష్ట్ర ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దుతాం.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు మనకు ఇచ్చిన అతి పెద్ద ఆయుధం ఓటు హక్కు



1949 లో రాజ్యాంగం రాసేటప్పుడు ప్రపంచంలో చాలా దేశాల్లో ధనవంతులకు మాత్రమే ఓటు ఉండేది. చదువుకున్న వారికి పన్ను కట్టేవారికి మాత్రమే ఓటు కానీ అంబేద్కర్ గారు ఆర్టికల్ 326 లో ఒకే ఒక వాక్యం రాశారు భారతదేశంలో 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడికి, కులం, మతం, ఆస్తి, చదువు, ఆడ, మగ అనే తేడా లేకుండా ఒకే ఓటు వన్ మన ,వన్ ఓటు వన్ వాల్యూ
అంటే టాటా బిర్లా ఓటు విలువ
మీ ఊరి రేషన్ కార్డు ఉన్న నిరుపేద రైతు ఓటు విలువ కూడా
ఇదే ఆయన మన చేతికి ఇచ్చిన బ్రహ్మాస్త్రం ఈ ఆయుధాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి
అమ్ముకోకండి సద్వినియోగం చేసుకోండి
రేషన్ బియ్యాన్ని అమ్మినట్టే ఓటును రూ.500మందు సీసాకి అమ్మితే 5 ఏళ్లు మీ గొంతును అమ్మినట్టే. ఒక ఓటు అమ్మితే 1825 రోజులు ప్రశ్నించే హక్కు పోతుంది
ప్రశ్నించే నాయకుడిని ఎన్నుకోండి
మాకు సన్న బియ్యం ఇస్తారా మా పిల్లలకు స్కూల్ బాగు చేస్తారా మా చెరువు నీళ్లు ఇస్తారా అని అడిగేవాడిని గెలిపించండి. కులం, మతం చూసి కాదు, పని చేసేవాడిని చూసి ఓటేయండి
రాజ్యాంగాన్ని కాపాడండి
ఓటు హక్కు వల్లే మీకు రేషన్ కార్డు, ఉచిత బియ్యం కరువు సాయం వస్తోంది. ఓటు లేకపోతే ప్రభుత్వం మిమ్మల్ని లెక్క చేయదు. అందుకే ప్రతి ఎన్నికల్లో తప్పకుండా ఓటేయండిఅంబేద్కర్ గారు చెప్పినట్టు ఓటు అనేది కేవలం హక్కు కాదు, అది మీ ఆత్మగౌరవాన్ని కాపాడే ఆయుధంరేషన్ షాపులో సన్న బియ్యాన్ని ఎలా వృధా చేయకూడదో అలాగే మీ ఓటును కూడా వృధా చేయకండిమీకు దీని మీద ఒక పూర్తి అవగాహన కార్యక్రమం పోస్టర్ సిరీస్ కావాలా రేషన్ హక్కు ఓటు హక్కు రెండూ అంబేద్కర్ ఇచ్చిన ఆయుధాలే అనే టైటిల్ తో జై భీమ్ జై జై కాంగ్రెస్ దళిత రత్న దబ్బేట రమేష్ టిపిసిసి కార్యదర్శి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ చైర్మన్ .. ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ ఫోరం అధ్యక్షులు

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రావణుడిలాంటి మోడీని గద్దె దించే వరకు కాంగ్రెస్ వానర సైన్యమై పోరాడుతుంది

ఓటు బచావో. దేశ్ బచావో. నినాదాలతో బీజేపీ నేతల గుండెలదరాలి.
డాక్టర్ అంబేద్కర్ గారు కల్పించిన ఓటు హక్కును తొలగించేందుకు బీజేపీ కుట్ర చేస్తుంది
ఇప్పటివరకు 13.50 కోట్ల ఓట్లు తొలగించారు..20 కోట్ల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతుంది
మొత్తంగా 15 నుండి 20 శాతం ఓట్లను తొలగించలని కుట్ర చేస్తున్నారు
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్



పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం: పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి

?(పరకాల - అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 03, 2026)



?పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యుత్తమ నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. పరకాల పట్టణ కేంద్రంలోని నూతన ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, కల్పిస్తున్న మౌలిక



వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇన్-పేషెంట్ వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్యం, మందుల పంపిణీపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి వైద్య అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం రోజురోజుకూ పెరుగుతోందని, దానికి అనుగుణంగా ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోందని అన్నారు. పేద ప్రజలకు నిరంతరం మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉంచామని వెల్లడించారు. ఆసుపత్రిలో అన్ని ప్రధాన విభాగాలకు సంబంధించి ప్రత్యేక వైద్య నిపుణులు (స్పెషలిస్ట్ డాక్టర్లు) అందుబాటులో ఉన్నారని, స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి వేలాది రూపాయల అధిక వైద్య ఖర్చులు భరించలేక అప్పులపాలు కావద్దని, అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఉచిత వైద్య సేవలు పొందాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య అధికారులు, పారామెడికల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారతదేశపు తొలి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ 1966-77, 1980-84 హయాంలో దీజ, మైనార్టీలకు జరిగిన ప్రయోజనాలు



భారతదేశపు మొదటి మహిళా ప్రధాని మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం ఆమె తెచ్చిన పెద్ద మార్పులు ఇవి:
1. రాజ /రూ లకు
20 సూత్రాల పథకం 1975దీంట్లోనే బంధువేతర విముక్తి, భూమిలేని పేదలకు భూమి పంపిణీ - ఎక్కువ లబ్ధిదారులు దళితులు, ఆదివాసీలే
బ్యాంకుల జాతీయాకరణ 1969లో 14 పెద్ద బ్యాంకులను ప్రభుత్వం చేతిలోకి తీసుకోవడం దీనివల్ల దళితులు, పేదలకు లోన్లు రావడం మొదలైంది. అంతకు ముందు బ్యాంకులు ధనవంతులకు మాత్రమేరిజర్వేషన్ల అమలును కఠినం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో రాజ 15%, రూ 7.5% రిజర్వేషన్ ను పక్కాగా అమలు చేయించారు.
అత్యాచార నిరోధక చట్టాలు, బంధు వెట్టి చాకిరి రద్దు చట్టం 1976
దీజ వెనుకబడిన తరగతులు లకు
ఇందిరా గాంధీ టైంలోనే మండల్ కమిషన్ వేయడానికి పునాది తర్వాత 1979 లో మొరార్జీ ప్రభుత్వం వేసినా బీసీల లెక్కలు తీయాలనే ఆలోచన ఆమె హయాంలోనే మొదలైంది
భూ సంస్కరణలు భూ పరిమితి చట్టం భూస్వాముల దగ్గర నుండి లక్షల ఎకరాలు తీసి బీసీ, ఎస్సీలకు పంచారు
మైనార్టీలకుఅలీగఢ్ ముస్లిం యూనివర్సిటీకి మైనార్టీ హోదా కాపాడటం
ఉర్దూ భాషకు ప్రోత్సాహం మైనార్టీ విద్యా సంస్థలకు నిధులు
1980 లో మైనార్టీ కమిషన్ ఏర్పాటుకు ప్రతిపాదన అందరికీ కలిపి పేదలకుగరీబీ హఠావో నినాదం 1971 పేదలే లక్ష్యంగా పథకాలు రేషన్ వ్యవస్థను బలోపేతం చేయడం నేడు మీకు వస్తున్న సన్న బియ్యం హక్కు కూడా ఆ రోజు వేసిన పునాదే అందరికీ ఉచిత విద్య, ఉపాధికి ప్రాధాన్యం.ఇ ఒక్క మాటలో ఇందిరా గాంధీ ధనవంతుల బ్యాంకులు భూములు తీసి పేదలకు ఇచ్చిన నాయకురాలు గా రాజూ దీజ, మైనార్టీల్లో గుర్తుండిపోయారు అందుకే నేటికీ పేదలు ఆమెను ఇందిరమ్మ అని పిలుస్తారుతెలంగాణలో ఇందిరమ్మ ఇండ్లు ఆ పేరు మీదే వచ్చాయి జై భీమ్ జై జై కాంగ్రెస్ దళిత రత్న దబ్బేట రమేష్ టిపిసిసి కార్యదర్శి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ చైర్మన్ ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ ఫోరం అధ్యక్షులు







దీ.04/11/2026 రోజున పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి గారి యొక్క పర్యటన షెడ్యూలు



తుమ్మిడిహట్టి బ్యారేజ్ పైన మహారాష్ట్రతో నిరంతరం సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ముంపునకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని వారికి సూచించారు. ఇప్పటికే చేసుకున్న ఒప్పందాలు, ఇతర అంశాలకు సంబంధించిన పత్రాలను మహారాష్ట్రకు అందజేయాలని సీఎం స్పష్టం చేశారు.
జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తుమ్మిడిహట్టి పైన అధికారులతో సమీక్ష జరిపారు. మహారాష్ట్రతో ఇటీవల జరిపిన చర్చలు, ఇతర అంశాలపైన అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. ఇందుకోసం అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో ఉంచుతామన్నారు. భూముల ముంపుపైన మహారాష్ట్ర ఎలాంటి సర్వే చేయించుకున్నా తమకు అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర అధికారులకు కావాల్సిన సమాచారం ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు.ఈ సమీక్షలో ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ ఇరిగేషన్ సెక్రటరీ శ్రీధర్ ఇరిగేషన్ ఈఎన్‌సీ జనరల్ రమేష్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.







గ్రామస్తుల ఆహ్వానమేరకు త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామం లో శ్రీ లింగమంతుల స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రూ ఖ ఫౌండేషన్ చైర్మన్ హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ గారు అనంతరం మాట్లాడుతూ లింగమంతుల స్వామి ఆశీస్సుల తో పెద్దదేవులపల్లి గ్రామ ప్రజలు పాడి పంటల అభివృద్ధి తో సుబిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత మరియు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

అర్హులైన ప్రతి పట్టభద్రుడు విధిగా ఓటరుగా నమోదు కావాలి: ఆత్మకూరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేవూరి జలంధర్ రెడ్డి



(ఆత్మకూరు - అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 03, 2026)


వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు, గూడెపాడు గ్రామాల్లో ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేవూరి జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పట్టభద్రులను కలిసిన నాయకులు ఫారం-18 ద్వారా ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు.


ఈ సందర్భంగా రేవూరి జలంధర్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల, విద్యావంతుల గొంతుకను శాసనమండలిలో బలంగా వినిపించేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును నమోదు చేసుకుని ప్రజాస్వామ్య బలోపేతంలో భాగస్వామి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి కక్కెర్ల రాజు, బిఎల్ఎలు పరికరాల వాసు, జిల్లా కార్యదర్శి చిదిరాల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ పరికి రమేష్ బాబు, అల్వాల రవి, పోరెడ్డి కృష్ణారెడ్డితో పాటు స్థానిక పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలి: తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి

?(వరంగల్ - అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 03, 2026)

?వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి వరంగల్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఎవివి





డిగ్రీ మరియు పిజి కళాశాల, లాల్ బహదూర్ కళాశాలల్లో సిబ్బంది, పట్టభద్రులతో అవగాహన సమావేశాలు నిర్వహించారు. మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తో కలిసి ఆయన మాట్లాడారు. ?ఈ సందర్భంగా సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేందుకు నవంబర్ 6వ తేదీ ఆఖరి గడువు అని, అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే ఆన్‌లైన్ ద్వారా లేదా దరఖాస్తు పత్రాల ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే ముఖ్యమైన వేదిక శాసనమండలి అని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదుకు సంబంధించి ప్రతిసారీ మళ్లీ నమోదు చేసుకునే విధానం సరైంది కాదని, ఒకసారి అర్హత సాధించిన ఓటరు పేరు నిరంతరం జాబితాలో ఉండేలా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ విధానపరమైన అంశంపై భారత ఎన్నికల సంఘానికి సమగ్ర ప్రాతినిధ్యం సమర్పిస్తానని వెల్లడించారు. ?మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ శాసనసభ్యుడు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, తమ ప్రాంతంలోని అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, విద్యావంతులు తీసుకోవాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, విశ్రాంత ఆచార్యుడు దినేష్, మాజీ కార్పొరేటర్లు వద్దిరాజు గణేష్, జోరిక రమేష్, మసూద్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరకాల పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వానం: చెత్త కుప్పలు, డ్రైయిన్లలో మురుగు నిల్వలతో జనం తీవ్ర ఇబ్బందులు

?(పరకాల - అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 03, 2026)

?పరకాల పురపాలక సంఘం పరిధిలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య నిర్వహణ తీవ్రంగా పడకేసింది. పురపాలక సిబ్బంది సకాలంలో చెత్తను సేకరించకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో రోజుల తరబడి, శివారు ప్రాంతాల్లో నెలల తరబడి ఎక్కడి చెత్త అక్కడే కుప్పలుగా పేరుకుపోతోంది. ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు, ఖాళీ స్థలాల్లో నిలిచిన చెత్త దుర్వాసన వెదజల్లుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

?మురుగు కాల్వలు సిల్ట్‌తో పూడుకుపోయి నీరు ముందుకు సాగక నిల్వ ఉండటంతో దోమల తీవ్రత విపరీతంగా పెరిగింది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా దోమల దాడి పెరగడంతో పలు కాలనీల ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి తీవ్ర జ్వరాల బారిన పడి ఆస్పత్రుల బాట పడుతున్నారు. చెత్తకుప్పల వద్ద పందులు, కుక్కలు చేరి వ్యర్థాలను చెల్లాచెదురు చేస్తుండటంతో కాలనీలన్నీ మురికి కూపాలుగా మారుతున్నాయి. వర్షాకాలం నేపథ్యంలో మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి అదనపు సిబ్బందిని నియమించాలని, చెత్తను ఎప్పటికప్పుడు తరలించి మురుగు కాల్వలను శుభ్రం చేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు.



పత్తి పంటకు మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత అధికారులదే: రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు

?(వరంగల్ - అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 03, 2026)

?రైతులు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు, మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ మార్కెట్ అధికారులపైనే ఉందని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు స్పష్టం చేశారు. మంగళవారం తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి, పత్తి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ?ఈ సందర్భంగా వరికెల కిషన్ రావు మాట్లాడుతూ.. ఇతర వ్యవసాయ మార్కెట్లతో పోలిస్తే ఏనుమాముల మార్కెట్‌లో పత్తికి తక్కువ ధరలు లభిస్తుండటంపై రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, దీనికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మార్కెట్‌లో పారదర్శకంగా బహిరంగ వేలం నిర్వహించి రైతులకు సరైన ధర కల్పించాలని కోరారు. పత్తి



కొనుగోళ్లలో వ్యాపారుల మధ్య ఏమైనా కుమ్మక్కు పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి జరగకుండా నిబంధనల ప్రకారమే పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ?ఇప్పటికే ఎల్ నినో ప్రభావంతో వర్షాలు సకాలంలో కురవక పత్తి దిగుబడి గణనీయంగా తగ్గిందని, ఎకరాకు రావాల్సిన దిగుబడి రాక పెట్టిన పెట్టుబడులు కూడా దక్కని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో పత్తికి సరైన ధర రాకపోవడం రైతులను మరింత ఆర్థిక ఇబ్బందుల్లోకి నెడుతోందన్నారు. ఆసియాలోనే రెండవ అతిపెద్ద మార్కెట్ అయిన ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ రైతుల చెమటకు తగిన ప్రతిఫలం అందించే కేంద్రంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు, భూపాలపల్లి



శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు, శాసనమండలి సభ్యుడు బసవరాజు సారయ్య, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి ఆయూబ్ ఖాన్‌లతో కలిసి రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. సమావేశ ప్రారంభానికి ముందు అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యావంతుల సమస్యల పరిష్కారానికి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని వెల్లడించారు. గత ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. ఉన్నత విద్యావంతుడు, సమాజంపై స్పష్టమైన అవగాహన కలిగిన రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపిస్తే పట్టభద్రుల గొంతుకగా శాసనమండలిలో నిలుస్తారని, వారి సమస్యలపై నిరంతరం పోరాడతారని పేర్కొన్నారు. కాబట్టి ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు ఆలోచించి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి

(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 03, 2026)

వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి

చంద్రకళ ఆత్మహత్యపై న్యాయ విచారణ జరిపించాలి

బాధిత కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి

నిందితుడిపై వేగవంతమైన న్యాయ విచారణ జరిపించి కఠినంగా శిక్షించాలి: పాలడుగు నాగార్జున

నల్లగొండ /కరీంనగర్ నవంబర్ 3 (అన్వేషనేత్రం ప్రతినిధి): శాతవాహన విశ్వవిద్యాలయంలో న్యాయ విద్య రెండో సంవత్సరం చదువుతున్న డాకూరి చంద్రకళ (23) ఆత్మహత్య ఘటనపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. షాద్‌నగర్‌కు చెందిన ఎస్సీ దక్కలి సామాజిక వర్గానికి చెందిన చంద్రకళ నిరుపేద కూలీ కుటుంబం నుంచి వచ్చి కష్టపడి న్యాయ విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. చదువులో చురుగ్గా ఉంటూ ఎస్సై పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఆమె.. మహిళా సమస్యలపై చైతన్య మహిళా సంఘంలో పనిచేయడంతో పాటు సెలవు రోజుల్లో పేద పిల్లలకు చదువు, కరాటే నేర్పిస్తూ సామాజిక సేవ చేసేవారని పేర్కొన్నారు. గజ్జల హరికృష్ణ వేధింపులు, మోసం ఈ ఘటనకు కారణమై ఉండవచ్చన్న ఆరోపణల నేపథ్యంలో అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలికితీయాలని కోరారు. విద్యాసంస్థల్లో విద్యార్థినులపై వేధింపులు జరుగుతున్నా ప్రభుత్వం, విశ్వవిద్యాలయ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. చంద్రకళ ఆత్మహత్య ఘటనపై న్యాయ విచారణ జరిపించి బాధ్యులపై చట్టపరమైన



చర్యలు తీసుకోవాలని, నిందితుడు గజ్జల హరికృష్ణపై వేగవంతమైన న్యాయస్థానంలో విచారణ జరిపించి కఠిన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం అందించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి, రిజిస్ట్రార్ బాధ్యతలపైనా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థినుల భద్రత కోసం కౌన్సెలింగ్ కేంద్రాలు, షీ బృందాలను సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని, పౌర సమాజం, మేధావులు, ప్రజాసంఘాలు, పోలీసులు, విశ్వవిద్యాలయ అధ్యాపకులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థినుల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించకుండా, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు.

తీర్థయాత్రికులకు ఐఆర్‌సీటీసీ శుభవార్త.. హైదరాబాద్ నుంచి నాలుగు ప్రత్యేక రైళ్లు!

దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలకు భారత్ గౌరవ్ రైళ్లలో యాత్రలు.. దేశీయ, అంతర్జాతీయ విమాన పర్యాటక ప్యాకేజీల ప్రకటన:సహాయ మేనేజర్ పి.వి. వెంకటేష్

నల్లగొండ/హైదరాబాద్ నవంబర్ 3 (అన్వేషనేత్రం ప్రతినిధి):తీర్థయాత్రలు చేయాలనుకునే భక్తుల కోసం భారతీయ రైల్వే ఆధ్వర్యంలోని ఐఆర్‌సీటీసీ నాలుగు ప్రత్యేక భారత్ గౌరవ్ పర్యాటక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. నవంబరు 10 నుంచి డిసెంబరు 27 వరకు హైదరాబాద్ నుంచి ఈ యాత్రలు ప్రారంభం కానున్నాయి. తెలుగు రాష్ట్రాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన నాలుగు ప్రత్యేక ప్యాకేజీల వివరాలను ఐఆర్‌సీటీసీ పర్యాటక విభాగం సహాయ మేనేజర్ పి.వి. వెంకటేష్ వెల్లడించారు.

నాలుగు ప్రత్యేక యాత్రలు ఇలా..

మొదటి యాత్రగా 'సప్త జ్యోతిర్లింగ దర్శన్' (ఎస్‌సీజడ్‌బీజీ68) నవంబరు 10 నుంచి 20 వరకు కొనసాగుతుంది. ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, ద్వారకలోని నాగేశ్వర్, సోమనాథ్, పుణెలోని భీమశంకర్, నాసిక్‌లోని త్రయంబకేశ్వర్, ఛత్రపతి శంభాజీనగర్‌లోని ఘృష్ణేశ్వర్ క్షేత్రాలను సందర్శిస్తారు. ఒక్కొక్కరికి సాధారణ తరగతి టికెట్ ధర రూ.18 వేలు, మూడో తరగతి ఏసీకి రూ.27,400, రెండో తరగతి ఏసీకి రూ.35,500గా నిర్ణయించారు. ఈ రైలు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, ముద్ఖేడ్, నాందేడ్, పూర్ణ మీదుగా ప్రయాణిస్తుంది.

రెండో యాత్ర 'దివ్య దక్షిణ యాత్ర జ్యోతిర్లింగంతో' (ఎస్‌సీజడ్‌బీజీ69) నవంబరు 23 నుంచి డిసెంబరు 1 వరకు కొనసాగుతుంది. తిరువణ్ణామలై, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, చిదంబరం, తిరుచ్చి, తంజావూరు



నాలుగో యాత్రగా మరోసారి 'సప్త జ్యోతిర్లింగ దర్శన్' (ఎస్‌సీజడ్‌బీజీ71) నిర్వహించనున్నారు. డిసెంబరు 17 నుంచి 27 వరకు జరిగే ఈ యాత్రలో ఉజ్జయిని, ద్వారక, సోమనాథ్, పుణె, నాసిక్, ఛత్రపతి శంభాజీనగర్ పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. టికెట్ ధరలు సాధారణ తరగతికి రూ.18 వేలు, మూడో తరగతి ఏసీకి రూ.27,400, రెండో తరగతి ఏసీకి రూ.35,500గా ఉన్నాయి. ఈ రైలు కూడా సికింద్రాబాద్ నుంచి బయలుదేరి కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, ముద్ఖేడ్, నాందేడ్, పూర్ణ మీదుగా ప్రయాణిస్తుంది.

యాత్రికులకు సమగ్ర సౌకర్యాలు

ప్యాకేజీలో భాగంగా రైలు ప్రయాణం, బస్సు సదుపాయం, హోటల్ వసతి, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, తాగునీరు, పర్యాటక సహాయకుల సేవలు, సందర్శనా స్థలాలకు రవాణా, ప్రయాణ బీమా కల్పించనున్నారు. రైల్వే స్టేషన్ నుంచి ఆలయాల వరకు రవాణా సదుపాయం కూడా ఉచితంగా అందించనున్నారు. ప్రతి రైలు పెట్టెకు ఒక భద్రతా సిబ్బందిని నియమించడంతో పాటు రైలులో నిఘా కెమెరాలతో భద్రత కల్పించనున్నారు. టికెట్ల బుకింగ్, ఇతర వివరాల కోసం 9701360701, 9281030744, 9281030734, 9281030727, 9281030759 నంబర్లను సంప్రదించాలని సూచించారు. పూర్తి వివరాలు ఐఆర్‌సీటీసీ పర్యాటక వెబ్‌సైట్ ఎఽఽ.ఱటీవిఖీశీబతీఱంఎ.ఎశీఎలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

విమాన పర్యాటక ప్యాకేజీలు కూడా..

శీతాకాలాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నుంచి దేశీయ, అంతర్జాతీయ విమాన పర్యాటక ప్యాకేజీలను సైతం ఐఆర్‌సీటీసీ ప్రకటించింది. దేశీయంగా కాశ్మీర్‌కు ఐదు రాత్రులు, ఆరు రోజుల పర్యటన డిసెంబరు 31 నుంచి ప్రారంభం కానుండగా, టికెట్ ధర రూ.41,120గా ఉంది. అండమాన్‌కు డిసెంబరు 2 నుంచి ఆరు రోజుల పర్యటనకు రూ.67,750, ఛత్తీస్‌గఢ్‌కు అదే తేదీ నుంచి ఐదు రోజుల పర్యటనకు రూ.34,800, ఒడిశాకు డిసెంబరు 3 నుంచి ఐదు రోజుల పర్యటనకు రూ.34,050గా ధరలు నిర్ణయించారు. తమిళనాడుకు ఫిబ్రవరి 7 నుంచి ఏడు రోజుల పర్యటనకు రూ.41,450గా ప్రకటించారు. అంతర్జాతీయ ప్యాకేజీలో భాగంగా శ్రీలంకలోని రామాయణ యాత్రతో పాటు శంకరి దేవి శక్తిపీఠం సందర్శనకు డిసెంబరు 14 నుంచి ఆరు రోజుల పర్యటన ఏర్పాటు చేశారు. దీని ధర రూ.84,100గా ఉంది. భారత్ గౌరవ్ రైలు, దేశీయ విమాన పర్యాటక ప్యాకేజీలకు సెలవు ప్రయాణ రాయితీ (ఎల్‌టీసీ) వర్తిస్తుందని వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌సీటీసీ పర్యాటక పర్యవేక్షకులు కొక్కుల ప్రశాంత్, గంగాధరి జయంత్, పలువురు ప్రయాణ ఏజెంట్లు పాల్గొన్నారు.







నిత్యవసర వస్తువులపై ధరల పెంపకం పై కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేకంగా.. ఎల్బీనగర్ నియోజకవర్గం మహిళలతోటి భారీ ర్యాలీ ధర్నా కార్యక్రమం పాల్గొన్న ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. దీ=నా. పార్టీ నాయకులు మహిళా నాయకురాలు మాజీ కార్పొరేటర్ పద్మ గారు కోనేటి నరసింహ జక్కిడి రఘువీరారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రవి భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు ఘన సన్మానం

ఈరోజు పెద్ద కొడప్ గల్ మండల కేంద్రంలో 2026--2027 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన క్రీడా పోటీల్లో కబడ్డీ, రగ్బీ మరియు అథ్లెటిక్స్ విభాగాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన పెద్ద కొడప్ గల్ మండలం మరియు జుక్కల్





నియోజకవర్గానికి చెందిన విద్యార్థులను (క్రీడాకారులను) జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్, మాజీ ప్రచార కమిటీ అధ్యక్షులు సౌదగర్ అరవింద్ గారు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కమల మేడం, యంగ్ ఇండియా నోడల్ ఆఫీసర్ వెంకట్ సర్, పీడీలు సత్యం, సంజీవ్, ధర్మేందర్, రాజు సర్, శాంతి, ప్రియాంక మరియు పీఈటీ అంబిక గార్లు పాల్గొన్నారు.





నకిరేకల్ నియోజకవర్గం

రామన్నపేట మండలం, సిరిపురం, బోగారం గ్రామాల్లోఐజూజూఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను లిప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్ ఆర్ ఓ ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నకిరేకల్ నియోజకవర్గం



నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన గోగుల స్వాతి అయిటి పాముల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారి తనయుడు వేముల విపుల్ కుమార్ నకిరేకల్ ఏరియా ఆసుపత్రికి చేరుకుని స్వాతి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



ప్రజా సమస్యలే అజెండాగా బీసీ రాజ్యాధికార యాత్ర

చిన్న వ్యాపారులు, కులవృత్తిదారులు, రైతులు, యువతతో మమేకమైన తీన్మార్ మల్లన్న

నల్లగొండ, నవంబర్ 3 (అన్వేషణ నేత్రం ప్రతినిధి):

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్ర కొనసాగుతోంది. యాత్ర



41వ రోజు నల్లగొండ నుంచి మునుగోడు వైపు సాగింది. మార్గమధ్యంలో చిన్న వ్యాపారులు, కులవృత్తిదారులు, రైతులు,



యువతను కలుసుకున్న మల్లన్న వారి జీవనోపాధి, వృత్తులు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.


నల్లగొండ పట్టణ గ్రంథాలయం వద్ద కేతేపల్లికి చెందిన విద్యార్థి సాయి మల్లన్నను కలిశారు. మేదరి కులానికి చెందిన విజయ్‌కుమార్ సంప్రదాయ చాటల తయారీ వృత్తిలో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. పాతబస్తీలో ఇస్త్రీ దుకాణాలు నిర్వహిస్తున్న లక్ష్మణ్, శంకర్, భీమనపల్లి తమ సమస్యలను మల్లన్న దృష్టికి తీసుకెళ్లారు. గృహ నిర్మాణ మండలి వద్ద అరటిపండ్లు విక్రయిస్తున్న మల్లయ్య, వెంకటమ్మలను కలిసి వారి జీవనోపాధి, వ్యాపార ఇబ్బందులను తెలుసుకున్నారు. వారి వద్ద అరటిపండ్లు కొనుగోలు చేసి మల్లన్న సంఘీభావం తెలిపారు. గుర్రంపోడుకు చెందిన బొడ్డు సతీష్ తనకు ఇల్లు మంజూరు కాకుండా జానారెడ్డి కుమారుడు అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ, న్యాయం జరిగేలా చూడాలని మల్లన్నను కోరారు. నల్లగొండకు చెందిన లింగస్వామి కుటుంబ సభ్యులతో కలిసి యాత్రకు మద్దతు ప్రకటించి మల్లన్నను శాలువాతో సత్కరించారు. రవాణా వ్యాపారి ప్రవీణ్ కూడా యాత్రకు సంఘీభావం తెలిపారు.

కంచనపల్లిలో ఘన స్వాగతం

అనంతరం నల్లగొండ మండలం కంచనపల్లికి చేరుకున్న మల్లన్నకు బీసీ మహిళ సంధ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు హారతులతో స్వాగతం పలికారు. గణేష్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో యువకులు తరలివచ్చి పాదయాత్రకు మద్దతు తెలిపారు. గ్రామంలోని బంగారు మైసమ్మ ఆలయంలో మల్లన్న కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు రాములు వ్యవసాయంలో ఎదురవుతున్న సమస్యలను మల్లన్నకు వివరించారు. ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ బీసీ రాజ్యాధికార యాత్ర మునుగోడు దిశగా కొనసాగింది.







నకిరేకల్ నియోజకవర్గం

రామన్నపేట మండలం, సర్నేని గూడంలో ఐజూజూ మరియు ఎల్లంకి గ్రామంలో ఐ కే పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్ ఆర్ ఓ గారు ప్రజాప్రతినిధులు అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





నకిరేకల్ నియోజకవర్గం



చిట్యాల మండలం, గుండ్రాంపెల్లి సుంకనపెల్లి గ్రామాల్లో ఐజూజూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారుప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

పట్టభద్రులంతా విధిగా ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి: కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి



(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 03, 2026)

ఖమ్మం--నల్గొండ--వరంగల్ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కోర్టు సముదాయంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ పరిచయ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యుడు కె.ఆర్. నాగరాజు, శాసనమండలి సభ్యుడు బస్వరాజు సారయ్య, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ ఆయూబ్ ఖాన్, కుడా చైర్మన్ గుండు సుధారాణితో కలిసి ఆయన కోర్టు సముదాయంలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు హెల్ప్ డెస్క్‌ను సందర్శించారు. అనంతరం రెండు బార్ అసోసియేషన్లతో పాటు మహిళా బార్ అసోసియేషన్ న్యాయవాదుల ఛాంబర్‌ను సందర్శించి న్యాయవాదులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లా కోర్టు సముదాయంలో సుమారు 3 వేల మందికి పైగా న్యాయవాదులు ప్రాక్టీస్ చేస్తున్నారని, సమాజంపై విశేష ప్రభావం చూపగల గొప్ప మేధావి వర్గంగా న్యాయవాదులు ఉన్నారని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు చేసుకోవడానికి నవంబర్ 6వ తేదీ చివరి రోజని, అర్హులైన పట్టభద్రులందరూ గడువులోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న హెల్త్ కార్డుల సమస్యతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే వరంగల్ నగర అభివృద్ధి గురించి మాట్లాడుతూ.. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్డు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయని, ప్రజాప్రతినిధులంతా సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి: బీఆర్ఎస్ పార్టీ నాయకులు

(ఆత్మకూరు - అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 03, 2026)


వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు కొత్తగట్టు గ్రామంలో ఓటరు నమోదు ప్రక్రియను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముమ్మరం చేశాయి. సమన్వయ సభ్యుడు సావురే రాజేశ్వర్ రావు, కొత్తగట్టు మాజీ సర్పంచ్ బొల్ల నరేష్, క్లస్టర్ ఇన్‌చార్జి కలకోట్ల రాజేష్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో సమన్వయంతో పటిష్టమైన కార్యాచరణ చేపట్టారు.

గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జిల నాయకత్వంలో ఇంటింటికీ తిరుగుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేశారు. పట్టభద్రులను నేరుగా సంప్రదిస్తూ, ఓటరు నమోదుకు అవసరమైన వివరాలను సేకరిస్తూ, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదయ్యేలా కృషి చేస్తున్నారు. అలాగే నూతనంగా ఓటు నమోదు చేసుకునే వారికి ఎమ్మెల్సీ ఓటు ప్రాధాన్యతను, ప్రజాస్వామ్యంలో విద్యావంతుల ఓటు హక్కు ఆవశ్యకతను సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాచర్ల రాజేష్, కోరుకొప్పుల సదానందం, గీరబోయిన అశోక్, కాంప రాజేందర్, నీల సందీప్ తో పాటు స్థానిక కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అక్షయవేదిక
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట



ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదు

వచ్చే ఏడాది భారత్ వేదికగా జరిగే వన్డే క్రికెట్ వరల్డ్ కప్ పై టీమిండియా కెప్టెన్ శుభ్ మన్ గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిన్న వెస్టిండీస్ తో జరిగిన మూడో వన్డేలో భారత్ ఓటమి పాలైన నేపథ్యంలో గిల్.. వచ్చే వరల్డ్ కప్ లో జట్టు కూర్పుపై ఈ వ్యాఖ్యలు చేశాడు. వరల్డ్ కప్ కోసం టీమ్ లో ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదని, త్వరగా కుదురుకోవాల్సి ఉందని జట్టులో ఆటగాళ్లను ఉద్దేశించి వ్యాఖ్యానించాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. విండీస్ తో సిరీస్ గెల్చుకున్నా, మూడో వన్డేలో ఓటమి తర్వాత గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిజాయితీగా చెప్పాలంటే, ప్రయోగాలు చేయడానికి అంత సమయం లేదన్నాడు. తాము ఆడాలనుకుంటున్న జట్టు కూర్పుతోనే బరిలోకి దిగాలని అనుకుంటున్నట్లు వెల్లడించాడు. తదుపరి సిరీస్ నాటికి తమకు కావాల్సిన ఆటగాళ్లందరూ అందుబాటులోకి వస్తారని ఆశిస్తున్నానని గిల్ తెలిపాడు. ప్రపంచ కప్‌లో తాము ఏ కూర్పుతో ఆడాలనుకుంటున్నామో, ఆ కూర్పుతోనే ఆడటం ప్రారంభించాలనుకుంటున్నామని తేల్చిచెప్పేశాడు. వాస్తవానికి విండీస్ తో సిరీస్ జరుగుతున్న సమయంలోనే 2026 ఆసియా క్రీడలు కూడా జరగడంతో, ఆ జట్టులో సభ్యుడిగా ఉన్న టీమిండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. అలాగే గాయం కారణంగా హార్దిక్ పాండ్యా కూడా జట్టుకు అందుబాటులో లేడు. వివిధ కారణాల వల్ల ఆటగాళ్లు జట్టుకు దూరమవ్వడం నిరాశ కలిగించే విషయమని గిల్ అభిప్రాయపడ్డాడు. దీంతో రాబోయే సిరీస్ లకు బుమ్రా, హార్దిక్ లను జట్టులోకి తీసుకుని ఆడించేందుకు గిల్ సిద్ధమవుతున్నాడు.

మరో సిరీస్ నుంచి హార్దిక్
పాండ్యా అవుట్


ఆస్ట్రేలియా ఎ జట్టుతో పుదుచ్చేరి వేదికగా జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత ఎ జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తాజా గాయం కారణంగా ఈ సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. అతని స్థానంలో ముంబైకి చెందిన సూర్యాంశ్ షెడ్గె ఎంపికయ్యాడు. ఈ నెల 6, 9, 11 తేదీల్లో టీమిండియా ఏ– ఆస్ట్రేలియా ఏ జట్ల మధ్య ఈ మ్యాచ్ లు జరుగనున్నాయి. తన సత్తా నిరూపించుకోవడానికి షెడ్గెకు సువర్ణావకాశాన్ని లభించినట్టయింది. హార్దిక్ పాండ్యాను వరుస గాయాల బెడద వదలట్లేదు. బెంగళూరు నేషనల్ క్రికెట్ అకాడమీలో ఫిట్‌నెస్ టెస్ట్ సందర్భంగా అతని కుడి పిక్క భాగంలో తీవ్ర అసౌకర్యం తలెత్తింది. అనంతరం నిర్వహించిన ఎంఆర్ఐ స్కానింగ్‌లో అతనికి మైల్డ్ ఇంట్రామెడుల్లరీ ఎడెమా సమస్య ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. ఫలితంగా.. రాబోయే న్యూజిలాండ్ పర్యటనకు సైతం అతను ఎంపిక కావడం అనుమానమే. ఈ సిరీస్ కంటే ముందే పూర్తి ఫిట్‌నెస్ సాధించి జాతీయ జట్టులోకి తిరిగి రావాలనే పాండ్యా సుదీర్ఘ నిరీక్షణకు మళ్లీ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. హార్దిక్ పాండ్యాతో పాటు హర్షిత్ రాణా కూడా ఇప్పట్లో కోలుకోవడం కష్టంగానే కనిపిస్తోంది. గాయం కారణంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో ఉంటోన్నాడీ ఫాస్ట్ బౌలర్. దీనివల్ల ఇప్పటికే ఆఫ్ఘనిస్తాన్, వెస్టిండీస్ సిరీస్ లను చేజార్చుకోవాల్సి వచ్చింది. ఆసియా గేమ్స్ కూ దూరం అయ్యాడు. ప్రస్తుతం అతని ఫిట్ నెస్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే న్యూజిలాండ్ పర్యటనకు కూడా అందుబాటులో ఉండకపోవచ్చని చెబుతున్నారు.అటు షెడ్గె కూడా కొంతకాలం పాటు గాయాలతో సతమతం అయ్యాడు. కండరాల నొప్పితో ఇబ్బంది పడ్డాడు. దేశవాళీ టోర్నీలకు దూరం అయ్యాడు. బెంగళూరులో బీసీసీఐకి చెందిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో గడిపాడు. తాజాగా అతను పూర్తి ఫిట్ నెస్ సాధించడంతో బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తుది పరీక్షల అనంతరం పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు నిర్ధారణ కావడంతో నేరుగా పుదుచ్చేరిలో ఉన్న భారత–ఎ తో చేరాడు. ఈ ఏడాది ఐర్లాండ్, ఇంగ్లాండ్, జింబాబ్వే పర్యటనల్లో భారత్ తరఫున మూడు అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడాడు సూర్యాంశ్. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై చాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. శ్రీలంకలో జరిగిన ముక్కోణపు సిరీస్‌లోనూ భారత్ 'ఎ' తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడీ ఆల్ రౌండర్. అక్కడ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగి అయిదు మ్యాచ్‌ల్లో 147 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా తరహాలోనే బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ రాణించే సత్తా అతనికి ఉంది.





RNI.No. TELTEL/2010/32434
అక్షయవేదిక
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా CINEMA



వారణాసిలో మరో సర్‌ప్రైజ్..

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న వారణాసిపై రోజురోజుకూ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవలం తెలుగు ప్రేక్షకుల కోసమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో విపరీతమైన ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. రాజమౌళి గత చిత్రాలైన బాహుబలి, ఆర్ఆర్ఆర్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. అయితే వారణాసి విషయంలో మాత్రం ఆయన మరింత భారీగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

అతనికి నేను
ఒకే చెప్పేశా..

టాలీవుడ్‌లో కథానాయికగా అడుగుపెట్టి దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న నటి అనుష్క శెట్టి. గ్లామర్ పాత్రలతో కెరీర్ ప్రారంభించిన ఆమె.. ఆ తర్వాత నటనకు ప్రాధాన్యత ఉన్న విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ముఖ్యంగా అరుంధతి, బాహుబలి, రుద్రమదేవి, భాగమతి వంటి సినిమాలు అనుష్కకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చాయి. అయితే సినిమాల్లో ఎంత పాపులారిటీ ఉన్నప్పటికీ.. వ్యక్తిగత విషయాల విషయంలో మాత్రం అనుష్క చాలా ప్రైవేట్‌గా ఉంటారు. తన వ్యక్తిగత జీవితం గురించి పెద్దగా మాట్లాడేందుకు ఇష్టపడని ఈ స్వీటీ.. అప్పుడప్పుడు ఇంటర్వ్యూల్లో తన జీవితానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుంటుంటారు. అలాంటి ఓ సందర్భంలో ఆమె చెప్పిన చిన్ననాటి ప్రేమ జ్ఞాపకం ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్న అనుష్క.. తాను ఆరో తరగతిలో ఉన్నప్పుడు జరిగిన ఓ సరదా సంఘటనను పంచుకున్నట్లు సమాచారం. ఓ అబ్బాయి తన దగ్గరకు వచ్చి నేరుగా 'ఐ లవ్ యు' అని చెప్పాడట. అయితే అప్పటికి ప్రేమ అంటే ఏమిటో, 'ఐ లవ్ యు' అనే మాటకు అసలు అర్థం ఏమిటో కూడా తనకు తెలియదని అనుష్క చెప్పుకొచ్చారు. ఆ మాట విన్న వెంటనే ఏం చేయాలో తెలియక అమాయకంగా 'సరే' అని చెప్పేశానని నవ్వుతూ గుర్తుచేసుకున్నారు. చిన్న వయసులో జరిగిన ఆ సంఘటనను ఇప్పుడు తలుచుకుంటే చాలా అమాయకంగా, అందంగా అనిపిస్తుందని ఆమె పేర్కొన్నారు. తన బాల్యంలో మిగిలిపోయిన మధురమైన జ్ఞాపకాల్లో అదొకటని చెప్పడంతో.. అనుష్క అభిమానులు కూడా ఈ విషయాన్ని ఆసక్తిగా షేర్ చేస్తున్నారు.అనుష్క వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో రకరకాల వార్తలు, ఊహాగానాలు వినిపిస్తూనే ఉంటాయి. ముఖ్యంగా ఆమె వివాహం ఎప్పుడు జరుగుతుంది.? ఎవరిని పెళ్లి చేసుకోబోతున్నారు.? అనే ప్రశ్నలు అభిమానుల్లో చాలాకాలంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అదే సమయంలో ఓ పాన్ ఇండియా హీరోతో అనుష్కకు ప్రేమ సంబంధం ఉందంటూ గతంలో పలు సందర్భాల్లో వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే అలాంటి ప్రచారాలపై ఇద్దరూ పలుమార్లు స్పందిస్తూ తాము మంచి స్నేహితులమని స్పష్టం చేసిన సందర్భాలు ఉన్నాయి. సినిమాల్లోకి రాకముందు అనుష్క ముంబైలో యోగా శిక్షకురాలిగా పనిచేశారు. ఆ సమయంలో దర్శకుడు పూరీ జగన్నాథ్ దృష్టిలో పడటంతో.. నాగార్జున హీరోగా తెరకెక్కిన 'సూపర్' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత వరుస సినిమాలతో దూసుకుపోతుంది.





Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434